

28న పిఠాపురంలో మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఎపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో పిఠాపురం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో ఈ నెల 28న మంగళవారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివద్ధి సంస్థ అధికారి డి.హరిశేషు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో సుమారు పన్నెండు కంపెనీల్లో 600 ఉద్యోగావకాశాలు ఉన్నట్టు చెప్పారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ కంప్యూటర్స్, డిప్లొమా, బిఎస్‌సి కెమిస్ట్రీ, ఎంఎస్‌సి కెమిస్ట్రీ విద్యార్హత గల యువత ఈ ఉద్యోగాలకు అర్హులన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి రూ. 10 వేలు నుంచి రూ. 25 వేలు వరకు జీతం స్కేల్ ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 96664720877, 9059641596 నంబర్లలో సంప్రదించాలని ఈ సందర్భంగా అధికారి హరిశేషు తెలిపారు.

ధీమా ఇవ్వని బీమా

- 30 రోజుల్లో అందని పరిహారం
- పెండింగ్‌లో వైఎస్ఆర్ బీమా క్లెయిమ్స్
- బాధిత కుటుంబాల నిరీక్షణ



ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

కాకినాడ రూరల్ పండూరుకు చెందిన బావిశెట్టి దుర్గాప్రసాద్ (24) గతేడాది ఆగస్టు నెలలో, పెదపూడికి చెందిన అనసూరి శ్రీనివాస్ (46) ఆగస్టు 23న రోడ్డు ప్రమాదానికి గురై మరణించారు. వీరికి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం నేటికీ అందలేదు. గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన పెదిరెడ్డి నాగ రంగబాబు(52) నవంబర్ 13న పాముకాటుకు గురై మతి చెందాడు. ఇంకా పరిహారం ఖాతాలో జమ కాలేదని మతుడు కుమారుడు నూకేష్ తెలిపాడు. గండేపల్లి గ్రామానికి చెందిన ఆలారి ముల్లయ్య (44) అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గతేడాది సెప్టెంబరులో సాధారణ మరణానికి గురయ్యాడు. రూ. లక్ష పరిహారం నేటికీ అందలేదు. ఇలా అనేకమంది వైయస్సార్ బీమా పథకంలో పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. వాస్తవానికి 30 రోజుల్లోపే బీమా పరిహారం సొమ్ములు బాధిత కుటుంబాలకు అందాల్సి ఉంది.

వైఎస్సార్ బీమా పథకంలో భాగంగా 18-50 ఏళ్లలోపు వారు సహజ మరణం పొందితే రూ.లక్ష, ప్రమాదవశాత్తు మరణించినా, శాశ్వత వైకల్యం పొందినా రూ.5 లక్షల చొప్పున పరిహారం అందజేస్తారు. 51-70 ఏళ్ల లోపు వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.3 లక్షలు చొప్పున అందిస్తారు. ప్రమాదంలో పాక్షిక వైకల్యం పొందిన వారికి రూ.2.50 లక్షలు అందజేస్తారు. అయితే వ్యక్తి మృతి చెందిన తరువాత బాధిత కుటుంబానికి 30 రోజుల్లోగా అందాల్సిన బీమా పరిహారం పలువురికి నెలలు గడుస్తున్నా నేటికీ అందని పరిస్థితి నెలకొంది. సహజ మరణం పొందిన వ్యక్తి వివరాలను 7 రోజులు, ప్రమాదలకు గురైతే 15 రోజుల్లోపు సచివాలయాల్లో నమోదు చేయించాలి. వైఎస్సార్ బీమా సభ్యుడిగా ఉన్న వ్యక్తి చనిపోతే వెంటనే రూ.10 వేలు మట్టి ఖర్చుల కింద అందజేయాలి. మిగిలిన మొత్తాన్ని నామినీ వ్యక్తిగత బ్యాంకు ఖాతాకు జమ చేస్తారు.

ఎదురు చూపులు

కాకినాడ జిల్లాలో గతేడాది జూలై 1 నుంచి ఇప్పటి వరకు 1,045 మంది మరణించారు. వీరిలో 916 మంది సాధారణ మరణం చెందగా ఇప్పటివరకు 631 మందికి రూ.6 కోట్ల 31 లక్షల పరిహారం అందించారు. ఇంకా 285 మందికి రూ.2.85 కోట్ల పరిహారం జమ కావాల్సి ఉంది. 128 మంది వివిధ ప్రమాదాల్లో చనిపోగా ఇప్పటి వరకు 59 మందికి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున రూ.2.95 కోట్లు జమయ్యాయి. ఇంకా 69 మందికి రూ.3.45 కోట్ల పరిహారం సొమ్ము అందాల్సి ఉంది. నెలలు తరబడి క్లెయిములు పరిష్కారం కాకపోవడంతో బాధిత కుటుంబాలకు వైయస్సార్ బీమా సొమ్ములు కోసం నిరీక్షణ తప్పడం లేదు. ఇంటి పెద్దను, ఆసరా అందించే వారిని కోల్పోయి కుటుంబాల పోషణ కష్టంగా మారిన పరిస్థితుల్లో ప్రభుత్వం అందిస్తున్న ఈ సొమ్ము వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ నేపథ్యంలో క్లెయిములను త్వరితగతిన పరిష్కరించి పరిహారం సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

త్వరితగతిన పరిష్కారానికి చర్యలు

ఎవరైనా సాధారణ, ప్రమాదానికి గురైన మరణాలు జరిగితే వెంటనే సచివాలయాల ద్వారా మాకు దరఖాస్తులు అందుతున్నాయి. వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. గతేడాది నుంచి ఇప్పటి వరకు నమోదైన అన్నింటినీ పరిష్కరిస్తున్నాం. పెండింగ్‌లో ఉన్న పరిహారం త్వరలోనే జమ అవుతుంది.

- కె.శ్రీరమణి, డిఆర్‌డిఎ పీడీ.

సాగు నీరందక ఎండిపోయిన పొలాలు

ప్రజాశక్తి-తాళ్లరేవు

ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం వల్లే సాగునీరందక శివారు పంట పొలాలు ఎండిపోయాయని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. హరిబాబు స్పష్టం చేశారు. మండలంలోని చొల్లంగి, పి.మల్లవరం పంచాయతీల్లో సాగునీరు అందక ఎండిపోయిన వరి పొలాలను ఆయన కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.రాజశేఖర్, వల్లు రాజుబాబుతో కలిసి బుధవారం పరిశీలించారు. అధికారంలో ఉన్న ప్రభుత్వ పెద్దలు, అధికారుల నిర్లక్ష్యం వల్లే సాగునీరు అందక వేలాది ఎకరాల్లో పంట ఎండిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని హరిబాబు అన్నారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ రైతులు తిరుకోటి నాగేశ్వరరావు, ఎం.డేవిడ్ రాజు, వాసంసెట్టి శివ మాట్లాడుతూ తమ పంట పొలాలకు నీరు వచ్చి సుమారు 45 రోజులయ్యిందని, తమ పంటలు పూర్తిగా ఎండిపోయాయని తమకు సాగునీరు ఇప్పించాలని కోరారు. హరిబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నీటి ఎద్దడి వస్తున్నా ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల వ్యవసాయలు ఎండిపోతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు సాగునీరు ఇచ్చి వ్యవసాయాన్ని రక్షించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు ఎండిపోయి నష్టపోయిన పంట పొలాలకు రెవెన్యూ అధికారులు ఎన్యూమరేషన్ చేసి పంట నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మల్లవరం క్రాస్ బండ వద్ద తహశీల్దారు పోతురాజు, ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. సాగునీరు అసలు అందని భూములకు ముందుగా సాగునీరు అందిస్తామని తహశీల్దారు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ రాజు, శ్రీపాదం సత్యనారాయణ, పిల్లి వీరనాగు, పంపన సత్యనారాయణ, మేడిశెట్టి సత్యనారాయణ, పలివెల ఏడుకొండలు, వాసంశెట్టి శ్రీనివాసు, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న హరిబాబు

ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలను చూపే సరికొత్త ఆవిష్కరణలు దిశగా ముందడుగు వేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా విద్యార్థులకు సూచించారు. బుధవారం కాకినాడ, ఎఎంజి ఇంగ్లిష్ మీడియం స్కూల్లో జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను కలెక్టర్ కతికా శుక్లా విద్యాశాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. తొలుత కలెక్టర్ కతికా శుక్లా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా డిఇఒ కెఎన్‌విఎస్ అన్నపూర్ణ సైన్స్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్ స్టాళ్లను ప్రారంభించి విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఎపిజె అబ్దుల్‌కలాం, సివి.రామన్ వంటి గొప్ప శాస్త్రవేత్తలు మన దేశానికి మంచి పేరు తెచ్చారని వారిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మూడు, నాలుగో తరగతుల నుంచే విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి పెంచుకునేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. సమస్యలను గుర్తించి, వాటి పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు మేధోమథనం చేసేలా చూడాలన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌లో ప్రయోగాలకు అవసరమైన ఉపకరణాలు అందుబాటులో ఉన్నాయని 3డీ ప్రింటర్స్, 3డీ స్కానర్లు వంటివి ఉన్నట్లు తెలిపారు. పాఠశాలల ప్రయోగశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో లేజర్ సెక్యూరిటీ సిస్టమ్, రోబోటిక్ వాక్యూమ్ క్లీనర్, హైడ్రాలిక్ వంతెన వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులను మరింత అభివద్ధి చేసేందుకు ప్రత్యేకంగా ఇంజనీరింగ్ బందాన్ని ఎగ్జిబిషన్‌కు పంపనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస్ వినీల్, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు డి.సుభద్ర, ఆర్‌జెడేనియల్ రాజు, ఎఎంజి స్కూల్ కరస్పాండెంట్ వేదమ్ కె.మొహంతి పాల్గొన్నారు.


వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభిస్తున్న కలెక్టర్

ముగ్గురు వాలంటీర్లకు నోటీసులు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సమావేశాలకు గైర్హాజరైన అచ్చంపేటకు చెందిన ఇద్దరు, గొంచాలకు చెందిన ఒకరికి షోకాజ్ నోటీసులను జారీ చేసినట్టు సామర్లకోట ఎంపిడిఒ డి.శ్రీలలిత చెప్పారు. బుధవారం మండలంలోని అచ్చంపేట, గొంచాల పంచాయితీ కార్యాలయాల్లో ఎంపిడిఒ శ్రీలలిత వాలంటీర్లు, సచివాలయాల సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్ ఇకెవైసి వెనుకబాటుగా ఉన్నందున మరింత వేగవంతం చెయ్యాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సమావేశానికి డుమ్మా కొట్టిన ముగ్గురు వాలంటీర్లకు షోకాజు నోటీసు ఇస్తున్నట్లు చెప్పారు. వాలంటీర్ల పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పవర గ్రామంలో జగనన్న లే అవుట్‌ను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

న్యాయ విచారణకు ద్వారంపూడి సిద్ధమా

ప్రజాశక్తి-సామర్లకోట

అవినీతి సామ్రాజ్యానికి పేరు పొందిన ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆయన ఆస్తులపై జ్యుడీషియల్ విచారణకు సిద్ధమా అని పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప సవాలు విసిరారు. బుధవారం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంఎల్ఎ ద్వారంపూడి రామేశ్వరం మెట్టను ఒకపక్క తవ్వుకుంటూ మరోపక్క పిడిఎస్ బియ్యాన్ని ఇతర దేశాలకు తరలిస్తున్న అతిపెద్ద అవినీతి పరుడన్నారు. 40 ఏళ్ల తన రాజకీయ జీవితంలో తమకు పూర్వీకుల ఆస్తులు మినహా ఏమీ లేవన్నారు. ఉమ్మడి జిల్లాలలో ఇటీవల చంద్రబాబు నిర్వహించిన యాత్రకు వస్తున్న స్పందనను జీర్ణించుకోలేని వైసిపి ప్రభుత్వం తమపై బురదజల్లేందుకు చూస్తోందన్నారు. కాకినాడలో ద్వారంపూడిపై పోటీ చేసేందుకు లోకేష్ రావాలని సవాళ్లు విసరడం హాస్యాస్పదంగా ఉందని ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అవినీతి ప్రజలందరికీ తెలిసిందని రానున్న ఎన్నికలలో అక్కడ ఉన్న నాయకులే పోటీ చేస్తే ద్వారంపూడి తెలుగుదేశం నాయకులు చేతిలో ఓడిపోవడం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు రంధి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కొత్తెం వెంకట శ్రీనివాస్, అడబాల కుమారస్వామి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చినరాజప్ప



విద్యార్థులను అభినందిస్తున్న వివిఎస్ ప్రిన్సిపల్

తైక్వాండోలో వివిఎస్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

తైక్వాండో జిల్లాస్థాయి పోటీలో వివిఎస్ పాఠశాల విద్యార్థులు గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించినట్లు విద్యా సంస్థల అధినేత అనిశెట్టి కృష్ణారెడ్డి బుధవారం తెలిపారు. ఆరో తరగతి విద్యార్థిని సత్య గోల్డ్ మెడల్, నాలుగో తరగతి విదార్థిని శిరీష సిల్వర్ మెడల్ సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడారాణించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులు. ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

నిరంతర చైతన్య దీప్తి శ్రీశ్రీ మహాప్రస్థానం

ప్రజాశక్తి-కాకినాడ, పెద్దాపురం

శ్రీశ్రీ మహాప్రస్థానం నిరంతరం చైతన్య దీప్తిగా నిలుస్తోందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మంగళవారం స్థానిక కచేరిపేట యుటిఎఫ్ హోమ్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శ్రీశ్రీ మహాప్రస్థానం సామూహిక పఠనం నిర్వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర వర్మ, సాహితీవేత్త అద్దేపల్లి ప్రభు మాట్లాడారు. జెవివి జిల్లా అధ్యక్షుడు కెఎంఎంఆర్ ప్రసాద్, పెన్షనర్ల సంఘం నేత సిహెచ్.సత్యనారాయణ రాజు, సాహితీ స్రవంతి అధ్యక్షులు మార్ని జానకిరామ్ చౌదరి, పోస్టల్ పెన్షనర్ల సంఘం నాయకులు తురగా సూర్యారావు, యుటిఎఫ్ సీనియర్ నేత సిహెచ్.వెంకట రమణ, గీతాంజలి దుర్గాదేవి, దళితోద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు, సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, జెవివి నాయకులు జిఎస్‌హెచ్‌పి.వర్మ, యుటిఎఫ్ నాయకులు టి.రవి చక్రవర్తి, కెవివి నగేష్, పివిఎన్.గణేష్, ఆవాల హరి, తానీషా, సోనీ, పెద్దిరాజు, ఆశీర్వాదం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు, కౌలు రైతు సంఘం అధ్యక్షులు మోర్త రాజశేఖర్, ఐద్వా నగర కార్యదర్శి కె.నాగజ్యోతి, సిఐటియు నాయకులు చంద్రమళ్ల పద్మ, మలక వెంకట రమణ, నర్ల ఈశ్వరి, మేడిశెట్టి వెంకట రమణ, వివి.సత్యనారాయణ మూర్తి, ఎం.కష్ణమూర్తి, సురేష్ పాల్గొన్నారు. పెద్దాపురం వరహాలయ్య పేటలోని యాసలపు సూర్యారావు భవనంలో సాహితీ స్రవంతి కార్యదర్శి కొత్త శివ అధ్యక్షతన మహాప్రస్థానం కవితా పఠనం చేశారు. సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోస్యుల కృష్ణబాబు, గౌరవాధ్యక్షులు చల్లా విశ్వనాథం, కోశాధికారి వంగలపూడి శివకష్ణ, జెవివి నాయకులు బి.అనంతరావు, జిల్లా కార్యదర్శి బుద్దా శ్రీనివాస్, యుటిఎఫ్ నాయకులు శివశంకర్, సూరిబాబు, ప్రజానాట్యమండలి నాయకులు రొంగల వీర్రాజు, సలాది సాయి సత్యనారాయణ, ఉప్పటి రవి, స్వర్ణ కుమార్, తాటి గడప సుబ్బారావు, ఆచార్యులు, పూడి శ్రీనివాస్, కూనిరెడ్డి అరుణ, దారపురెడ్డి కృష్ణ, మహాపాతిన రాంబాబు, పెద్దింటి సీతన్న, డి.సత్యనారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అద్దేపల్లి ప్రభు

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-కోటనందూరు

ఇటీవల మరణించిన పలువురి కుటుంబాలను రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా బుధవారం పరామర్శించారు. కోటనందూరుకు చెందిన ఎనిమిదో వార్డు సభ్యులు నందికి ప్రభుదాస్ గుండెపోటుతో, బిళ్ళనందూరుకు వాలంటీర్ మాతిరెడ్డి చిన్న శ్రీను రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులకు తన సొంత నిధులు రూ.50 వేల చొప్పున సాయం అందజేశారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎల్.శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యుడు జగటాలకోట సత్తిబాబు, ఎస్ఆర్‌సిపి నాయకులు గర్సింగు దొరబాబు, కొరుప్రోలు కృష్ణ, ఉల్లూరు శ్రీను, కురందాసు రాము, బొత్స సత్తిబాబు, సుర్ల రాజు, చింతకాయల చినబాబు పాల్గొన్నారు.


పరామర్శిస్తున్న మంత్రి రాజా


సిబ్బందితో మాట్లాడుతున్న అదనపు కమిషనర్

కాకినాడలో పారిశుధ్య పనుల తనిఖీ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు బుధవారం నగరంలో పారిశుధ్య పనులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఐదో సర్కిల్ పరిధిలోని జగన్నాథపురం ఏటిమొగ, గౌరీశంకర్ పేట ప్రాంతాల్లో ఇంటింటికీ చెత్త సేకరణను పర్యవేక్షించారు. తడి పొడి చెత్తను వేరువేరుగా ఇస్తున్నారో లేదో ఆరా తీశారు. స్వయంగా కొన్ని నివాసాలకు వెళ్లి తనిఖీ చేశారు. కొన్నిచోట్ల తడి పొడి చెత్తను కలిపి ఇవ్వడాన్ని గుర్తించారు. అలా చేయవద్దని సూచిస్తూ తడి పొడి చెత్తను వేరువేరుగా డస్ట్ బిన్లలో మాత్రమే వేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలని కోరారు. సేకరించిన చెత్తను హూపర్ టిప్పర్ వాహనాల్లో తరలిస్తున్న విధానాన్ని పరిశీలించి కార్మికులకు సూచనలు ఇచ్చారు. చెత్తను విభజించి ఇచ్చే విషయంలో సచివాలయ ఉద్యోగులు, పారిశుధ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ ధర్మాజీ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-కోటనందూరు

అల్లిపూడిలో వైసిపి మండల కన్వీనర్ చింతకాయల చినబాబు యూత్ సహకారంతో విజన్ ప్రాథమిక కంటి ఆసుపత్రి వైద్య సిబ్బందితో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని చినబాబు అన్నారు. దీన్ని పరిసర ప్రాంత ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు. ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.

సామాజిక న్యాయానికి వైసిపి ప్రాధాన్యత

ప్రజాశక్తి-కాకినాడ

ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి బిసిలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పడమే కాదు చేసి చూపించారని కాకినాడ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల ఖాళీ అయిన పెద్దల సభకు 18 ఎంఎల్‌సి స్థానాల్లో ఏకంగా 14 స్థానాలు బిసిలకు కేటాయించడం గర్వపడాల్సిన విషయమన్నారు. గవర్నర్ కోటాలో కాకినాడ నుండి కర్రి పద్మశ్రీకి ఎంఎల్‌సి కేటాయించారన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు ఇస్తున్నారన్నారు. ఈ సందర్భంగా సిఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎంఎల్‌సి అభ్యర్థి కర్రి పద్మశ్రీని పరిచయం చేసారు. బందన హరి, కర్రి పద్మశ్రీలకు తగిన పదవులు దక్కడంతో కాకినాడకు తగిన గుర్తింపు లభించిందన్నారు. కర్రి పద్మశ్రీ గురించి కొన్ని పత్రికలు వాస్తవాలు విస్మరించి వక్రీకరించాయన్నారు. మొదటి నుంచి ఆమె వైసిపిలోనే ఉన్నారని ఫొటోలతో సహా వివరించారు. కాకినాడ పోర్టుకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తే సహించలేక ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తమ కుటుంబం వైసిపి కోసం కష్టపడ్డామని, తమపై ఆరోపణలు నిరూపించాలని లేనిపక్షంలో లోకేష్‌ను పోటీ నుంచి ఆపాలని సవాల్ చేశారు. మడ అడవులపై కోర్టు ఆదేశాలు అమలు చేస్తున్నామన్నారు. కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ సామాజిక న్యాయానికి సిఎం జగన్ అర్థం చెప్పారన్నారు. అందరి సహకారంతో ప్రజా సమస్యలు పరిష్కారానికి కషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, పసుపులేటి విజయలక్ష్మి, మాజీ డిప్యూటీ మేయర్లు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని పి.సావరంలో ఇటీవల చోటు చేసుకున్న అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరుపుల రాజా బుధవారం పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. బియ్యం, దుస్తులు ఆర్థిక సాయం బాధిత కుటుంబ సభ్యులకు రాజా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు తమరాల సత్యనారాయణ మాజీ ఎంపిపి భాస్కర్‌బాబు, ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు సర్పంచ్ నందమూరి రాజా, సింహాద్రి పెదబాబు, జట్ల రాజా ఉన్నారు.

ముగిసిన శివరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పంచారామ క్షేత్రమైన సామర్లకోట శ్రీ కుమారా రామ భీమేశ్వరాలయంలో భీమేశ్వర స్వామి, బాలా త్రిపుర సుందరి అమ్మవార్ల పుష్పయాగ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ పూజలతో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి డి.నాగ మల్లేశ్వరరావు, ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు మట్టపల్లి రమేష్ బాబు, అన్నవరం దేవస్థానం సభ్యురాలు నేతల వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

వేలం ఖరారు

ప్రజాశక్తి-సామర్లకోట

మున్సిపాలిటీ పరిధిలో మేకలు, పశువుల కబేళా, రోజువారీ మార్కెట్, వారపు సంతల్లో ఆసీలు వసూళ్ల హక్కుకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో వేలం పాటలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ వేలం పాటల్లో మేకల కబేళా ఆసీలుకు రూ.50 వేలు, పశువుల కబేళాకు రూ.1.60 లక్షలకు పాడుకున్నారు. రోజువారీ మార్కెట్ ఆసీలుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఆ పాట వాయిదా పడింది.

ముఖ హాజరుపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు నూరు శాతం ముఖ ఆధారిత హాజరు నమోదుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. బుధవారం ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి రేవు ముత్యాలరాజు ఉన్నతాధికారులతో కలిసి అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ముఖ ఆధారిత హాజరుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టరు కృతికా శుక్లా, జెసి ఎస్.ఇలాక్కియా, జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యారు. విసి అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ ఆధారిత హాజరు నమోదుపై ప్రత్యేకంగా దష్టి సారించినందున ప్రభుత్వ ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా ముఖ ఆధారిత హాజరు నమోదు చేసేలా ఆయా విభాగాల అధిపతులు చర్యలు తీసుకోవాలన్నారు. మత్స్య శాఖ ముఖ్య కార్యదర్శి గోపాల కృష్ణ దివ్వేది కమిషనర్ కన్నబాబుతో కలిసి ఆక్వా జోన్ గుర్తింపుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జెసిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో డిఆర్ఒ కె.శ్రీధర్‌రెడ్డి, జెడ్‌పి సిఇఒ ఎన్‌వివి.సత్యనారాయణ, డిఆర్‌డిఎ, డ్వామా పీడీలు కె.శ్రీరమణి, ఎ.వెంకటలక్ష్మి, డిపిఒ ఆర్.విక్టర్, డిఎఫ్ఒ ఐకెవి.రాజు హాజరయ్యారు.

కార్టూ'నిజం'



ఎపిలో.. ఇప్పటికీ మిమ్మల్ని నిత్యం తలచుకుంటున్నారు.. ప్రభూ..!!

జర్నలిస్టుల సమస్యలపై పోరాటం

ప్రజాశక్తి-పిఠాపురం

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని ఎపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.నవీన్‌రాజ్ అన్నారు. ఫెడరేషన్ పిఠాపురం నియోజకవర్గ సర్వసభ్య సమావేశం, నూతన కమిటీ ఎన్నిక బుధవారం పట్టణంలోని స్థానిక సూర్యరాయ గ్రంథాలయంలో నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించి ఫెడరేషన్ పోరాటాలు సాగిస్తోందన్నారు. నిబంధనలను సడలించి జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, అన్ని మండల కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టులు వారి కుటుంబాలకు ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఎం.లక్ష్మణ్, వల్లూరి నానాజీ, వాసంశెట్టి, శ్రీనివాసరావు, జి.లోవరాజు, సింహాచలం, నారాయణమూర్తి పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా కెవి.సత్యనారాయణ, ఐవిఆర్.మణికంత ఎన్నికయ్యారు.

సెంట్రల్ జైలుకు టిడిపి నేత పట్టాభి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

గన్నవరం నియోజకవర్గంలో టిడిపి కార్యాలయంపై దాడి, విధ్వంసం ఘటనల నేపథ్యంలో అరెస్టయిన టిడిపి నాయకులు కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌ను పోలీసులు బుధవారం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు. తొలుత ఆయన్ని కోర్టులో హాజరుపరిచారు. రిమాండ్ నిమిత్తం ఆయన్ను గన్నవరం సబ్‌జైలుకు తరలించాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఆ జైలులో ఖాళీ లేకపోవడం, వసతులు లేకపోవడంతో వేరే జైలుకు తరలించాలని పోలీసులు న్యాయమూర్తిని అభ్యర్థించారు. ఈ మేరకు పట్టాభితో పాటు మరో 11 మంది టిడిపి నాయకులను పోలీసులు సెంట్రల్‌జైలుకు తీసుకొచ్చారు. ఈ సమయంలో కనీసం మీడియాను సైతం అనుమతించలేదు. వారిని తీసుకొచ్చిన పోలీసు వాహనం సెంట్రల్ జైలులో ప్రవేశించగానే ప్రధాన ద్వారాన్ని మూసివేశారు.


కిరాణా షాపును ప్రారంభిస్తున్న సురేష్‌కుమార్

'చేదోడు'ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-సామర్లకోట

చేదోడు పథకం ద్వారా అందిస్తున్న రూ.10 వేలను అందరూ సద్వినియోగం చేసుకుని వ్యాపారాలు ద్వారా తమ కుటుంబానికి అండగా ఉండాలని 31వ వార్డు కౌన్సిలర్ పాగా సురేష్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక 31 వార్డులో భాస్కర్ కాలనీలోని ఒక మహిళతో ఏర్పాటు చేసుకున్న కిరాణా షాపును ఆయన ప్రారంభించారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు కేశవస్వామి బైపాస్ కాలనీలో ఉన్న శ్రీ విజయ కనకదుర్గాదేవి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. వేద పారాయణం, మహా చండీయాగంతో ఆలయ ప్రాంగణం కిట కిట లాడింది. అనంతరం అన్నదానం నిర్వహించారు.

చంద్రబాబును విమర్శించే అర్హత లేదు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జగన్ రెడ్డి బినామీగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వనరులను దోచుకుంటున్న ద్వారంపూడి ఎంఎల్ఎ ద్వారంపూడికి చంద్రబాబును విమర్శించే అర్హత లేదని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ టిడిపి పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వనమాడి కొండబాబు బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. చంద్రశేఖర్ రెడ్డి అవినీతి అక్రమ వ్యాపారాలపై పెద్దాపురంలో చంద్రబాబు మాట్లాడిన మాటలు అన్నీ వాస్తవాలేనన్నారు. జగన్ రెడ్డి అండదండలతో పేదవారికు అందాల్సిన రేషన్ బియ్యం ఇతర దేశాలకు తరలించడం ద్వారానూ వేల కోట్లు సంపాదించారని, మైనింగ్, మట్టి, ఇసుక, మాదకద్రవ్యాల సరఫరా వంటి అక్రమ వ్యాపారాలతో ద్వారంపూడి వేలకోట్ల రూపాయలు దోచుకుంటూ అధికారం అండ, ధన బలంతో డ్రగ్స్ మత్తులో లోకేష్ బాబుపై సవాళ్లు విసురు తున్నట్టు చెప్పారు. ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్న కాకినాడ పోర్టు నేడు ద్వారంపూడి అక్రమ వ్యాపారాలతో అప్రతిష్ట పాలు చేశాడన్నారు. ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి చేసే అక్రమ వ్యాపారాల గతంలో అనేకసార్లు బయట పెట్టామని, వాటన్నింటిని నిరూపించడానికి టిడిపి సిద్ధంగా ఉందన్నారు.

సువార్త రాజుకు ఘన స్వాగతం

సామర్లకోట : ఇజ్రాయిల్ దేశంలో 50వ సారి పర్యటించి సామర్లకోటకు చేరుకున్న పాస్టర్ ఈలి సువార్త రాజుకు ట్రూ గాస్పల్ చర్చ్ సంఘ సభ్యులు బుధవారం ఘన స్వాగతం పలికారు. ఆరాధన టీవీ ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ దేశంలోని ఏసుక్రీస్తు జన్మస్థలాన్ని రాజు దర్శించారు. అనంతరం సువార్తరాజు ను ఘనంగా సన్మానించారు.

సాగుపై అవగాహనతో అధిక దిగుబడి

ప్రజాశక్తి - పెద్దాపురం

పామాయిల్ తోటల పెంపకంపై రైతాంగం అవగాహన పెంచుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చనిఉద్యాన వన శాఖ అధికారి ఎన్.సుజాత అన్నారు. బుధవారం మండలంలోని కొండపల్లిలో అరిగెల కొండబాబు పామాయిల్ తోటలో మండల ఉద్యానవన శాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన పామాయిల్ రైతుల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. బిందు సేద్యం ద్వారా తక్కువ నీటి వసతితో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. తెల్ల దోమ నివారణకు అధికారులు సూచించిన విధంగా మందులు వినియోగించాలన్నారు. పతంజలి ఫుడ్స్ పరిశ్రమ డిజిఎం డి.రవీంద్ర మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యంపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. గెలల కోత, గెలల నాణ్యత అంశాలపై రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ సదస్సులో పతంజలి ఫుడ్స్ పరిశ్రమ మేనేజర్ కె.వెంకటేశ్వరరావు, ఫీల్డ్ ఆఫీసర్ డి.ఎల్.వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఎం.వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న పామాయిల్ రైతులు

తుది ఘట్టానికి మహిళా హాకీ ఛాంపియన్‌షిప్

ప్రజాశక్తి-కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లా ప్రాధికార సంస్థ మైదానంలో జరుగుతున్న 13వ ఇండియా సీనియర్ మహిళ హాకీ పోటీలు తుది ఘట్టానికి చేరుకున్నాయి. బుధవారం ముగిసిన లీగుల మ్యాచ్‌లతో క్వార్టర్స్‌లో 8 రాష్ట్రాలు చోటు దక్కించుకున్నాయి. బుధవారం చివరి లీగల్ మ్యాచ్‌లు అన్నీ ఏకపక్షంగా సాగాయి. మహారాష్ట్ర, తమిళనాడు మధ్య జరిగిన మ్యాచ్‌లలో 8 గోల్స్ సాధించి మహారాష్ట్ర టీమ్ విజయం సాధించగా శాలిని భగవాన్ ప్లేయర్‌ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుంది. పాండిచ్చేరి అండమాన్ నికోబార్ మధ్య జరిగిన మ్యాచ్‌లో పాండిచ్చేరి 12 గోల్స్ సాధించి విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఆగ్నేష్ దక్కించుకుంది.



మధ్యప్రదేశ్, ఢిల్లీ మధ్య మ్యాచ్

వినియోగదారుల చట్టంపై అవగాహన

ప్రజాశక్తి- పెద్దాపురం

స్థానిక రామారావు పేటలోని 14, 15 వార్డుల సచివాలయంలో బుధవారం సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లకు వినియోగదారుల చట్టం-2019పై అవగాహన సదస్సు నిర్వహించారు. వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వినియోగదారుల చట్టంపై అవగాహన పెంచుకుని తమ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మోసాలకు గురైన వినియోగదారులు కన్స్యూమర్ కమిషన్ ద్వారా న్యాయం పొందవచ్చన్నారు. వినియోగదారులకు న్యాయం చేసేందుకు మూడంచెల కోర్టులు ఉన్నాయన్నారు. ఈ సదస్సులో సచివాలయ కార్యదర్శి ఏడుకొండలు, వినియోగదారుల సంఘం కార్యదర్శి ఎం.భాస్కర్ రావు, సభ్యులు కెవిపి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న సూర్యనారాయణ మూర్తి

బ్యాంక్ లింకేజీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ల పథకంలోని గృహ నిర్మాణ లబ్ధిదారులకు రూ.35 వేల బ్యాంకు లింకేజీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ ఆదేశించారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం కొమరగిరి లేఅవుట్‌లో గృహనిర్మాణ ప్రగతిపై అదనపు కమిషనర్ సిహెచ్ నాగనరసింహారావుతో కలిసి హౌసింగ్, ప్రత్యేకాధికారులు, ఇతరశాఖల అధికారులతో కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాల కోసం సుమారు 9,416 మంది అగ్రిమెంట్లు పూర్తి చేసుకోగా, 3,300 ఇళ్ల గ్రౌండింగ్‌లో ఉన్నాయన్నారు. వీటికి సంబంధించి గృహనిర్మాణ లబ్ధిదారులుగా ఉన్న 4,536 మంది గృహనిర్మాణ లబ్ధిదారులకు రూ.35 వేల చొప్పున బ్యాంకు లింకేజీ ప్రక్రియ పూర్తయ్యిందని, మిగిలిన 5 వేల మందికి త్వరితగతిన లింకేజి ప్రక్రియ పూర్తయ్యేలా బ్యాంకర్లతో చర్చించాలని సూచించారు. అలాగే ఎమినిటి కార్యదర్శులు జియోట్యాగింగ్‌తోపాటు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లింపు ప్రక్రియపై ప్రత్యేక దష్టిపెట్టాలన్నారు. సిఐలు కూడా ఈ అంశంపై నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా గృహనిర్మాణాల ప్రక్రియ వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. అదనపు కమిషనర్ నాగనరసింహారావు మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నందున దీనిపై లక్ష్యసాధన దిశగా ప్రగతి సాధించాలన్నారు.

జూనియర్ సివిల్ జడ్జిగా బుల్లెమ్మ

ప్రజాశక్తి - పెద్దాపురం



పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగా బుల్లెమ్మ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు విధులు నిర్వహించిన జి.హర్షవర్ధన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం నూతన మెజిస్ట్రేట్ బుల్లెమ్మ బార్ అసోసియేషన్ హాలులో న్యాయవాదులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వేదుల సుబ్రహ్మణ్యం(మణి), కందుల కుమార్, సీనియర్ న్యాయవాదులు గన్నంరాజు సత్యనారాయణ, కెవి.చలం, చావలి కృష్ణారావు, తటవర్తి సత్యనారాయణ, మడికి రాంబాబు, కెవి.రాయుడు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకంలో రాగి జావ

ప్రజాశక్తి- కరప

ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు రాగిజావ అందించనున్నారని ఎంఇఒ కెవి.కష్ణవేణి అన్నారు. బుధవారం మధ్యాహ్న భోజన అసిస్టెంట్ పథక సంచాలకులు నాగేశ్వరరావు పాల్గొని రాగిజావ పథకాన్ని ప్రారంభించారు. మంగళవారం, గురువారం, శనివారం ఉదయం 8:45 నిమిషాలకు పిల్లలకు ఈ రాగిజావను అందిస్తామని కష్ణవేణి తెలిపారు. దీనివల్ల పిల్లల్లో పోషక ఆహార లోపానికి, ఎదుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వడ్డి వెంకటేశ్వరరావు, శ్రీరామ్, వీరభద్రావతి, అలీమ్, ప్రియవాణి, అనిత, పలక రాజు, రాజబాబు పాల్గొన్నారు.

మోహన్ కుటుంబానికి దొరబాబు పరామర్శ

ప్రజాశక్తి-సామర్లకోట

మున్సిపల్ కౌన్సిలర్ జట్ల మోహన్ తండ్రి సుబ్బారావు ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని బుధవారం హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దవులూరి దొరబాబు పరామర్శించారు. ఈ కార్యకమంలో ఆవాల లక్ష్మీనారాయణ, సేపేని సురేష్, యార్లగడ్డ జగదీష్, మేకా శ్రీను, శెట్టిబత్తుల దుర్గ తదితరులు పాల్గొన్నారు.


పరామర్శిస్తున్న దొరబాబు తదితరులు

తల్లిదండ్రులకు బాలిక అప్పగింత

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

బాలిక కిడ్నాప్ కేసులో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్ఐ కె.రామారావు తెలిపిన వివరాల మేరకు వేలివెన్నులో ఒక ప్రైవేట్ కళాశాలలో బాలిక విద్యనభ్యసిస్తోంది. ఆమెను ప్రేమ పేరుతో ఇద్దరు నమ్మించారు. ఆదివారం పేరెంట్స్ విజిటింగ్ కోసం ఔటింగ్ ఇవ్వగా బీహార్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు బాలికను తీసుకెళ్లారు. దీనిపై కిడ్నాప్ కేసు నమోదైంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉండ్రాజవరం ఎస్ఐ ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి గాలించారు. నిందితులను పట్టుకుని బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు. కేసును వెంటనే చేదించిన ఎస్ఐ, ఎఎస్ఐ ప్రసాద్‌రావు, హెచ్‌సిలు జ్యోతిబాబు, బుజ్జి, కానిస్టేబుల్స్‌ను డిఎస్‌పి అభినందించారు.



దుకాణంను ప్రారంభిస్తున్న ఎస్ఐ రామారావు.

ఉండ్రాజవరంలో మందుల దుకాణం పారంభం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరంల నూతనంగా ఏర్పాటు చేసిన మందుల దుకాణాన్ని ఎస్ఐ కె.రామారావు బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఫార్మసీ సేవలు గ్రామీణ ప్రాంతాల్లోనూ అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఫార్మసీ ఎగ్జిక్యూటివ్స్ షరీఫ్, కె.రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-మండపేట

నియోజవర్గంలో టిడిపి శ్రేణులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్ఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన నివాసంలో పార్టీ మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జ్, నాయకులతో శుక్రవారం ఏలూరులో నిర్వహించే జోన్-2 సమావేశంపై చర్చించారు. వేగుళ్ల మాట్లాడుతూ పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలైన ఇదేం-ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి బూత్ కన్వీనర్ల క్లష్టర్, యూనిట్ ఇంచార్జ్ లతో సమన్వయంతో ఇంటింటికి వెళ్లి త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ రెడ్డి ప్రసాద్, మాజీ జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దాడులపై టిడిపి నాయకుల ఖండన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రాష్ట్రంలో దౌర్జన్య పాలన సాగుతోందని ప్రభుత్వ దాడులను టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్ బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో వైసిపి తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. ప్రభుత్వం దాడులను తక్షణమే ఆపాలని లేకుంటే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందన్నారు.


అగ్ని ప్రమాద బాధితులకు సాయం



బాధితులకు సాయం అందిస్తున్న గిరజాల బాబు, స్టాలిన్

ప్రజాశక్తి - కడియం

కడియం మండలంలో సంభవించిన వేర్వేరు అగ్ని ప్రమాదాల్లో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు బాధ్యత సేవా సంస్థ చేయూతనందించింది. వ్యవస్థాపక అధ్యక్షులు గిరజాల బాబు ఆధ్వర్యంలో జేగురుపాడు పంచాయతీ పరిధిలో ఉన్న పాములమెట్ట కాలనీలో బుధవారం అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు వంట పాత్రలు, బియ్యం, నిత్యావసర వస్తువులు, దుస్తులు పంపిణీ చేశారు. అలాగే కడియపులంక పంచాయతీ పరిధిలో ఉన్న దోసాలమ్మ కాలనీలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు సామగ్రి అందించారు. జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్ చంద్ర మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా బాధ్యత సేవా సంస్థ ఆధ్వర్యంలో గిరజాల బాబు అగ్ని బాధితులకు మానవత్వంతో చేస్తున్న సేవలను ప్రశంసించారు. గిరజాల బాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునే తత్వం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఈలి గోపాలం, ఎంపిటిసి మాజీ సభ్యులు రంపం గోపాలకృష్ణ, కె.బాబులు, ఎం.మహేష్, ఎ.వెంకట్రావు, బి.అన్న వరం, సర్కార్ భాష, కె.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.


గ్రామ దేవత ఉత్సవ కమిటీ సమావేశం

మోదుగులమ్మ జాతరకు ముహూర్తం

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి ప్రజలు ప్రతి ఐదేళ్లకోశారి చేసుకునే గ్రామ దేవత మోదుగులమ్మ జాతర ఏప్రిల్ 23, 24, 25 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించేందుకు బుధవారం సాయంత్రం గ్రామదేవత ఆలయం వద్ద ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఏప్రిల్ 25న గ్రామ దేవతకు నైవేద్యాలు అందజేయడంతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ నామన పరమేశ్వరరావు, పారిశ్రామికవేత్త సింహాద్రి జనార్ధనరావు, బిసి నాయకులు నక్కా చిట్టిబాబు, బి.వెంకటేశ్వరరావు, పోసిబాబు తదితరులు పాల్గొన్నారు.

బిసిలకు అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - గోపాలపురం

ముఖ్యమంత్రి జగన్ అన్ని పదవుల్లో బిసిలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇది హర్షణీయమని బిసి చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెలగల దుర్గారావు అన్నారు. బుధవారం గోపాలపురంలో బిసి చైతన్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇటీవల ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్‌గా నియమితులైన తానింకి గంగరాజుని ఘనంగా సత్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడారు. 18 ఎంఎల్‌సి స్థానాల్లో 11 స్థానాలను బిసిలకు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. మండల, జిల్లా పరిషత్, కార్పొరేషన్లనలోనూ బిసిలకు అగ్రస్థానం ఇచ్చారన్నారు. నామినేషన్లలో పదవుల్లోనూ, దేవస్థాన కమిటీల్లోనూ అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ఘనత బిసిలకే దక్కిందన్నారు. తానింకి సత్యనారాయణ మాట్లాడుతూ బిసిలకు అధికప్రాధాన్యతనిస్తున్న సిఎం జగన్‌కు, స్థానిక ఎంఎల్ఎ తలారి వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పడమటి సత్యనారాయణ, డి.ముత్తయ్యనాయుడు, వి.శశికుమార్, టి.సత్యనారాయణ, బి.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న తపాలా ఉద్యోగులు,సిబ్బంది

3వ రోజుకు తపాలా ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తపాలా ఉద్యోగుల నిరసన బుధవారం నాటికి 3వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తపాల ఉద్యోగల సంఘం కార్యదర్శి బి.కొండబాబు మాట్లాడారు. అధికారులు బెదిరింపు ధోరణిని విడనాడాలన్నారు. ఉద్యోగులపై వేదింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సేవ చేయడానికి తపాలా ఉద్యోగులు ఎప్పుడూ ముందుంటారన్నారు. ఎప్పటికప్పుడు విధిస్తున్న కొత్త ఖాతాల లక్ష్యాలను ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నా అనువుగాని టార్గెట్స్ విధించి వేధిస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులు నిరసన చేస్తున్నప్పటికీ అధికారులు మాత్రం లక్ష్యాలు పూర్తి చేయాల్సి ఒదేనంటూ ఒత్తిడి తెస్తున్నారన్నారు. సిబ్బంది ఐక్యంగా ఈ విధానాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు యుజి.ప్రకాష్, జెవి.సతీష్, ఎవి.నరసింహారావు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - గోపాలపురం

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆంగ్ల అధ్యాపకులు ఈడూరి గంగరాజు తన సొంత ఖర్చులతో స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి.రఫిక్ అహ్మద్, అధ్యాపకులు గంగరాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్, గోవాడ జాన్‌పీటర్, జి.నిర్మలకుమారి, పి.రత్నకుమారి, ఎంవిడి.భవాని, జి.అప్పారావు, కె.అప్పాజీ, దుర్గ పాల్గొన్నారు.

ఘనంగా కవలల దినోత్సవం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం పట్టణంలోని స్థానిక వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో బుధవారం కవలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీరామ చంద్రమూర్తి కవల పిల్లలైన విద్యార్థులను అభినందించారు. **కొత్తపేట** విద్యా బాల మందిర్ హైస్కూల్లో కవలలు దినోత్సవాన్ని నిర్వహించారు.